క్లుప్తంగా

తీర ప్రాంత అభివృద్ధికి విశేష కృషి

బాపట్ల: బాపట్ల నియోజకవర్గంలోని తీర ప్రాంత అభివృద్ధికి ఎమ్మెల్యే కోన రఘుపతి విశేష కృషి చేశారని ఆయన సతీమణి రమాదేవి పేర్కొన్నారు. మండలంలోని పాండురంగాపురం, ఆదివల్లి పాలెం గ్రామాల్లో సోమవారం ఎన్నికల ప్రచారం చేపట్టారు.నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ముందుకుపోవటం జరిగిందన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్న తీరును మహిళలకు రమాదేవి వివరించారు. ఈ కార్యక్రమంలో కోన రఘుపతి కోడలు అపురూప, పార్టీ నాయకులు నక్కా వీరారెడ్డి, కటికల యోహోషువా, కొక్కిలిగడ్డ చెంచయ్య, గోసుల కోదండం తదితరులు ఉన్నారు.

వేర్వేరు చోట్ల 21 మంది వలంటీర్లు రాజీనామా

భట్టిప్రోలు: ఎన్నికల కమిషన్ వలంటీర్ల సేవలను నిలిపి వేయడాన్ని నిరసిస్తూ వారంతా మూకుమ్మడిగా రాజీనామాలు చేస్తున్నారు. సోమవారం భట్టిప్రోలు మండలం పల్లెకోన, రాచూరు గ్రామా లకు చెందిన 21 మంది వలంటీర్లు మూకుమ్మ డిగా రాజీనామాలు చేశారు. పల్లెకోన ఇన్‌చార్జ్ సెక్రటరీ కోట శ్రీనివాసరావు, రాచూరు సెక్రటరీ సురేష్‌లతో పాటు మండల పరిషత్ కార్యాలయంలో సూపరింటెండెంట్ సీహెచ్ జలజలకు రాజీనామా పత్రాలు స్వయంగా అందజేశారు.

బండ్లమ్మ సేవలో విజిలెన్స్ డైరెక్టర్ రమణమూర్తి



పిట్టలవానిపాలెం: చందోలు బగళాముఖి(బండ్లమ్మ)అమ్మవారి దేవాలయాన్ని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ ఎల్‌వీ రమణమూర్తి దంపతులు సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయంలో వేగా జ్యువెలర్స్ వారి సౌజన్యంతో అందజేసిన తెలుగు సంవత్సర పంచాంగాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ మోదుగుల ప్రభాకర్‌రెడ్డి, సభ్యులు ఉన్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి నరసింహమూర్తి బగళాముఖి అమ్మవారి జ్ఞాపికను అందజేసి ఘనంగా సత్కరించారు.

ఎన్నికల విధుల నుంచి మినహాయింపుకు వినతి

బాపట్ల: ఎన్నికల విధుల్లో నుంచి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులను మినహాయించాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య చైర్మన్ బడుగు శ్రీనివాసు కోరారు.సమాఖ్య ఆధ్వర్యంలో పలువురు నాయకులు జిల్లా రెవెన్యూ అధికారిని సోమవారం కలిసి వినతి పత్రం అందించారు. పదవీ విరమణకు దగ్గరలో ఉన్న వారిని, దివ్యాంగులను, బాలింతలను, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులను ఎన్నికల విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు.

తెలుగు విప్లవ సాహిత్యంతో దిశానిర్దేశం

బాపట్ల: తెలుగు సాహిత్యంలో విప్లవ కవిత్వం అడుగిడిన నాటినుంచి ఈ దేశం దశ, దిశ మారిపోయాయని భారత జాతికి స్ఫూర్తిని ఇచ్చి దిశా నిర్దేశనం చేసిన ఘనత విప్లవ సాహిత్యానికి దక్కుతుందని విరసం అధ్యక్షులు, ప్రముఖ సాహితీవేత్త అరసవిల్లి కృష్ణ అన్నారు. బాపట్ల జిల్లా వెదుళ్ళపల్లి లోని వివేక కార్యాలయ ఆవరణలో వివేక సర్వీస్ సొసైటీ, ధృతి సంయుక్త నిర్వహణలో 91వ 'నెలనెలా నందివర్ధనం' సాహిత్య సమావేశం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో వక్తగా పాల్గొన్న విరసం అధ్యక్షులు, ప్రముఖ సాహితీవేత్త అరసవిల్లి కృష్ణ మాట్లాడారు. భావ కవిత్వంలోని కథా వస్తువులైన ప్రకృతి, ఆకాశం, వెన్నెలను అదృశ్యం చేస్తూ, వాస్తవిక దృష్టి, జన జీవన విధానం, ప్రజల కష్ట నష్టాలు కథా వస్తువులుగా అభ్యుదయ రచయితల సంఘం పుట్టిందన్నారు.

జనరంజక పాలన సీఎం వైఎస్ జగన్‌తోనే సాధ్యం

- రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణారావు
- వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గణేష్‌తో కలిసి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం



రాజోలు గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీ మోపిదేవి, డాక్టర్ ఈవూరి గణేష్

చెరుకుపల్లి: ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని వైఎస్సార్ సీపీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు, ఎంపీ మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని రాజోలు, ఆళ్ల వారిపాలెం, కనగాల గ్రామంలో సోమవారం నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందించటమే కాకుండా అభివృద్ధిని సైతం కళ్లకు కట్టినట్లు చూపించిన ఘనత వైఎస్సార్ సీపీకే దక్కుతుందన్నారు. ప్రచారంలో భాగంగా ఏ ఇంటకు వెళ్ళినా వైఎస్సార్ సీపీ హయాంలో తాము పొందిన సంక్షేమ లబ్ధి వివరాలను తెలుపుతూ ప్రజలు తమ ఆనందాన్ని పంచుకుంటున్నారని చెప్పారు. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ ఈవూరి గణేష్ మాట్లాడుతూ గ్రామాలను సైతం పట్టణాలకు దీటుగా వైఎస్సార్ సీపీ హయాంలోనే అభివృద్ధి చేయటం జరిగిందన్నారు. సచివాలయ వ్యవస్థను నెలకొల్పి ప్రభుత్వ సేవలను గ్రామాల చెంతకు చేర్చారన్నారు. పట్టణాలకు పరుగులు తీయకుండా సచివాలయం ద్వారా ప్రజలు తమకు అవసరమైన సేవలు పొందేలా జగనన్న సచివాలయాలను ఏర్పాటు చేశారన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అవసరాలను తీర్చుతున్నారన్నారు. సంక్షేమం, అభివృద్ధికి మారుపేరుగా నిలిచిన జగనన్నకు ప్రజలు మరోమారు అండగా నిలవాలన్నారు. బాపట్ల పార్లమెంటరీ అభ్యర్థి నందిగం సురేష్‌ను, రేపల్లె నియోజకవర్గ అభ్యర్థిగా నిలబడిన తనను గెలిపించాలని గణేష్ కోరారు. కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ దేవినేని మల్లికార్జునరావు, ఎంపీపీ మత్తి దివాకర రత్నప్రసాద్, జెడ్పీటీసీ సభ్యురాలు మరివాడ వెంకటపావని, వైస్ ఎంపీపీలు పైనం రంగారెడ్డి, కొత్తపల్లి సుమలత సుబ్బయ్య, బాపట్ల జిల్లా వైఎస్సార్ సీపీ ప్రధాన కార్యదర్శి చెన్ను కోటేశ్వరరావు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు. అనంతరం కనగాల గ్రామంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో ఎంపీ మోపిదేవి, ఈవూరి గణేష్‌లు పాల్గొన్నారు.

• కోనేటిపురంలో ఏడుగురు వలంటీర్లు రాజీనామా

కోనేటిపురం(భట్టిప్రోలు): కోనేటిపురం గ్రామానికి చెందిన ఏడుగురు వలంటీర్లు సోమవారం స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. సూపరింటెండెంట్ సీహెచ్ జలజకు రాజీనామా పత్రాలను అందించారు.

ప్రజా ప్రభుత్వాన్ని పునర్నిర్మిద్దాం

- ఎమ్మెల్యే కోన రఘుపతి
- కర్లపాలెం మండలంలో ఎన్నికల ప్రచారం
- 19న నామినేషన్ కార్యక్రమానికి హాజరు కావాలని పిలుపు



నల్లమోతువారిపాలెంలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే కోన

కర్లపాలెం: వైఎస్సార్ సీపీ బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థిగా ఈ నెల 19న నామినేషన్ వేస్తున్నానని వైఎస్సార్ సీపీ నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో తరలి వచ్చి తన అభ్యర్థిత్వాన్ని బలపరచాలని ఎమ్మెల్యే కోన రఘుపతి ప్రజలను కోరారు. సోమవారం రాత్రి కర్లపాలెం మండల పరిధిలోని సత్యవతీపేట, నల్లమోతువారిపాలెం, కొత్త నందాయపాలెం, పాతనం దాయపాలెం, ఏట్రవారిపాలెం గ్రామాలలో కోన రఘుపతి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ ఈనెల 19న నామినేషన్ కార్యక్రమానికి అంతా తరలి రావాలని ప్రజలను కోరారు. పేదలందరికీ మంచి జరగాలంటే వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. సీఎం జగన్ ముఖ్యమంత్రి అయిన నాటి నుంచి ఎన్నికల వాగ్దానాలను తూచా తప్పకుండా అమలు చేసి సంక్షేమ పథకాలను ప్రజల ఇంటి ముంగిటకే చేర్చి చరిత్ర సృష్టించారని చెప్పారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు మళ్లీ అమలు జరగాలంటే ఫ్యాను గుర్తుకు ఓటు వేసి జగనన్నను ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. తనను బాపట్ల ఎమ్మెల్యేగా, నందిగం సురేష్‌ను ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ కర్లపాలెం మండల అధ్యక్షుడు యల్లావుల ఏడుకొండలు, బాపట్ల టౌన్ అధ్యక్షుడు కాగిత సుధీర్‌బాబు, వైఎస్సార్ సీపీ నాయకులు కుంటా సూరయ్య, గరిగంటి కిరణ్, ఏసురాజు, మంత్రి వెంకటరామరాజు, ఆట్ల వెంకటేశ్వరమ్మ, అయ్యప్పరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, కావూరి చిట్టెమ్మ, వెంకటేశ్వరమ్మ, కావూరి శ్రీనివాసరెడ్డి, చీరాల సత్యనారాయణరెడ్డి, ఏట్ర ప్రసాద్‌రెడ్డి, మూనగల అయ్యప్పరెడ్డి, పిట్టు నాగాంజనేయరెడ్డి, పంద రబోయిన సుబ్బారావు, అక్కల శ్రీనివాసరెడ్డి, మల్లెల ఆదాము, దబ్బకూటి ఏడుకొండలు, అమీర్‌బేగ్, ఆసిఫ్ అలీ, కంకిపాటి నాగరాజు, ఆట్ల నాగేశ్వరరెడ్డి, యారం ఇసాక్, పులుగు మునిరెడ్డి, దొంతిరెడ్డి శివారెడ్డి, కూచిపూడి శ్యామ్యూల్ జాన్ పాల్గొన్నారు.

పిట్టలవానిపాలెం: ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రతి ఒక్కరూ ఓటేసి గెలిపించాలని వైఎస్సార్ సీపీ నాయకులు, బాపట్ల నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి కోన రఘుపతి తనయుడు కోన నిఖిల్ అన్నారు.మండలంలోని పిట్టలవానిపాలెం గ్రామ సచివాలయ పరిధిలో కోన రఘుపతి తనయుడు నిఖిల్ పార్టీ నాయకులతో కలిసి రెండో రోజు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలు అందజేశారు. ఆయన వెంట వైఎస్సార్ సీపీ బాపట్ల జిల్లా మహిళా అధ్యక్షురాలు యేట్ర అశ్వినిరెడ్డి, మండల కన్వీనర్ ఉయ్యూరి లీలా శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపీపీలు దెందుకూరి సీతారామరాజు, చేబ్రోలు కృపానందం, దోమ తిరుమలరెడ్డి, చేబ్రోలు సురేష్, మోదుగుల ప్రభాకర్‌రెడ్డి, డి.కోటిరెడ్డి, కుంతం ప్రసన్నరాజు, అక్కల మురళీ సముద్రాలరెడ్డి, మండే విజయ్‌కుమార్, బడుగు ప్రకాశరావు, శ్యామల నాగిరెడ్డి, సురేష్‌బాబు, కూసంపూడి దేవేంద్రరాజు, గుమ్మడి సీతయ్య తదితరులు ఉన్నారు.

నేటి నుంచి ఆలయాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలు

భట్టిప్రోలు: దైవం వేదాలను రక్షించి సృష్టిని ప్రారంభించిన పర్వదినమే ఉగాది అని సమరసత సేవా ఫౌండేషన్ బాపట్ల జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు సోమవారం పేర్కొన్నారు. ఉగాది పాడ్యమి నుంచి నవమి వరకు 9 రోజుల పాటు ఆధ్యాత్మిక ప్రాముఖ్యత కలిగిన వసంత నవరాత్రులలో భాగంగా అన్ని రామాలయాల్లో శ్రీ రామ జయ రామ జయ జయ రామ విజయ మంత్రం, భజన సంకీర్తనలు, సత్సంగాలు నిర్వహించాలని కోరారు. ఉగాది నుంచి శ్రీ రామనవమి పర్వదినం వరకు ఈ కార్యక్రమాలు జరపాలని పేర్కొన్నారు.

సీఎం జగన్‌కు అండగా నిలవాలి

రేపల్లె రూరల్: రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ అఖండ మెజార్టీతో గెలుపొందడంతో పాటు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మరోమారు రాష్ట్ర ముఖ్యమంత్రిగా పాలక పగ్గాలు చేపట్టటం ఖాయమని వైఎస్సార్ సీపీ యువ నాయకులు మోపిదేవి రాజీవ్, డాక్టర్ ఈవూరి సృజన్‌లు అన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని 22వ వార్డులో ఎంపీ మోపిదేవి వెంకట రమణారావు తనయుడు రాజీవ్, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ ఈవూరు గణేష్ తనయుడు డాక్టర్ సృజన్‌లు సోమవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బాపట్ల పార్లమెంటరీ అభ్యర్థి నందిగం సురేష్, రేపల్లె అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ ఈవూరు గణేష్‌లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ గడ్డం రాధాకృష్ణమూర్తి, మున్సిపల్ వైస్‌చైర్మన్‌లు గుజ్జర్లమూడి ప్రశాంత్‌కుమార్, తూనుగుంట్ల కాశీ విశ్వనాథగుప్త, వివిధ వార్డుల కౌన్సిలర్‌లు, కార్పొరేషన్‌ల డైరెక్టర్‌లు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా వరికూటి ఎన్నికల ప్రచారం



వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న వరికూటి అశోక్‌బాబు

కొల్లూరు : ఉరకలెత్తే ఉత్సాహం నడుమ వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచార పర్వాన్ని వేమూరు ఎమ్మెల్యే అభ్యర్థి వరికూటి అశోక్‌బాబు నిర్వహిస్తున్నారు. సోమవారం రాత్రి మండలంలోని పోతార్లంకలో ఆయన ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలుత స్థానిక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ప్రచారానికి శ్రీకారం చుట్టారు. అనంతరం గడప గడపకూ వెళ్లి ప్రచారం చేపట్టిన ఆయనకు ప్రజలు హారతులు పడుతూ వైఎస్సార్ సీపీపై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. ఎన్నికల్లో తమ మద్దతు వైఎస్సార్ సీపీకేనని తేటతెల్లం చేశారు. ప్రతి ఇంటికీ సీఎం వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి అందజేసిన సంక్షేమ పథకాలు అందినదీ లేనిదీ అడిగి తెలుసుకున్నారు. ఇళ్ల స్థలాలు మంజూరు కాలేదని పలువురు మహిళలు ఆయన దృష్టికి తీసుకురావడంతో స్పందించిన ఆయన అర్హత గల ప్రతి కుటుంబానికి సొంతింటి కల నెరవేర్చేలా తిరిగి అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తారని వివరించారు. సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన అన్నారు. ఎంపీ నందిగం సురేష్‌తో పాటు, వేమూరులో తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ సూర్యదేవర రామకృష్ణ, కొల్లూరు, వేమూరు జేసీఎస్ కన్వీనర్లు అయిల సుబ్బారావు, దాది సుబ్బారావు, వైస్ ఎంపీపీ మురాల రాంబాబు, ఎంపీటీసీ సభ్యులు బావిరెడ్డి వెంకట్రామయ్య, బుల్లా నవరత్నం, అమిరిశెట్టి శ్రీధర్, సర్పంచ్‌లు నసక వెంకట్రావు, భూపతి కిశోర్, మండల పరిశీలకుడు గాజుల మోహన్, మాజీ ఎంపీపీ పెరికల పద్మారావు, మాజీ సర్పంచ్‌లు కట్టుపల్లి సోమయ్య, సుగ్గున మల్లేశ్వరరావు, బొల్లా వీరరాఘవయ్య, గాజుల్లంక సొసైటీ డైరెక్టర్ వెలివల రామకృష్ణ, నాయకులు సింగం కృష్ణప్రసాద్, గుర్రం వీరరాఘవయ్య, పరిశ రంగారావు, గాంధి, గుర్రం కోటేశ్వరరావు, బెల్లం వెంకటేశ్వరరావు, దంతాల వీరరాఘవయ్య, శివయ్య, కోగంటి లవకుమార్, ఉప్పు శ్రీనివాసరావు, మోషే, ఆళ్లమూడి మధు, చిలకా ప్రకాశం, మాతంగి రత్నకుమార్, బిట్రగుంట సత్యనారాయణ, గాజుల శ్రీనివాసరావు, నూతలపాటి వెంకటేశ్వరరావు, దూళిపూడి రాంబాబు, రమేష్ పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

ఐలవరం(భట్టిప్రోలు): ప్రజల ముంగిటకే పాలన తీసుకువచ్చి సంక్షేమ పథకాలను ప్రజల ఇళ్లకే చేర్చుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన సంక్షేమాన్ని చూసి వైఎస్సార్ సీపీకి ఓటు వేయాలని వేమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వరికూటి అశోక్‌బాబు సతీమణి లక్ష్మి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం భట్టిప్రోలు మండలం ఐలవరంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికి వెళ్లి ఇప్పటి వరకు ప్రభుత్వం చేసిన సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు.

శంకరంబాడి సుందరాచారికి నివాళులు



బాపట్ల: తెలుగు తల్లి గీత రచయితగా శంకరంబాడి సుందరాచారి గుర్తింపు పొందారని సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహవర్మ అన్నారు. శంకరంబాడి సుందరాచారి 47వ వర్ధంతి సందర్భంగా సాహితీ భారతి ఆధ్వర్యంలో సాహితీ నిలయంలో జరిగిన సంతాప సమావేశంలో రచయితలు ఆయనకు నివాళులు అర్పించారు. రావూరి నరసింహవర్మ ప్రసంగిస్తూ ప్రభుత్వపరంగా స్కూల్స్ ఆఫ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసిన సుందరాచారి తనకు ఉన్న కవిత్వంపై మక్కువతో కవిగానే వ్యాపకం కొనసాగిస్తూ మంచి గుర్తింపు పొందారన్నారు. సాహితీ భారతి ఉపాధ్యక్షులు ఎం.మాలాద్రిరావు ప్రసంగిస్తూ శంకరంబాడీ సుందరాచారి రచించిన మా తెలుగు తల్లికి మల్లెపూదండ గీతాన్ని టంగుటూరి సూర్యకుమారి అద్భుతంగా ఆలపించిందని అన్నారు. రచయితలు ఆదం షఫీ, కస్తూరి శ్రీనివాసరావు, బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి, ఎస్ కృష్ణ, రెంటాల రాధాకృష్ణమూర్తి, ఎం జాకబ్, జ్యోతి, భ్రమరాంబ, వెంకటరెడ్డి తదితరులు తెలుగు తల్లి, శంకరంబాడి సుందరాచారి చిత్రపటాలకు పూలమాలలు వేశారు.